

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**ప్రజాశక్తి-రాజమహేంద్రవరం**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఎకెసి కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత పరీక్షల నిర్వహణను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కళాశాలలో పరీక్షలకు 542 మంది హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఎకెసి కళాశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్‌జెడి ఐ.శారద, ఇంటర్మీడియట్ ప్రాంతీయ తనిఖీ అధికారి ఎన్ఎస్‌విఎల్.నరసింహం తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడీల అరెస్టులపై నిరసన

**తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలిపేందుకు వెళుతున్న అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అరెస్టులపై సోమవారం పలుచోట్ల ఆందోళనలు చేపట్టారు.**

**ప్రజాశక్తి-యంత్రాంగం**

**రాజమహేంద్రవరం** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలిపేందుకు వెళుతున్న అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్‌ల అరెస్టులకు నిరసనగా ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద సిఐటియు నేతలతో కలిసి అంగన్‌వాడీలు సోమవారం నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్ మాట్లాడారు. ఎన్నికల ముందు జగన్ తెలంగాణ కంటే రూ.వెయ్యి అదనంగా జీతం ఇస్తానని వాగ్దానం చేసిన సంగతి నేడు మరిచారన్నారు. ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న అంగన్‌వాడీలకు రిటైర్ అయిన తర్వాత ఎలాంటి బెనిఫిట్స్ లేవని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫేస్ యాప్ రద్దు చేయాలని, తనిఖీల పేరుతో వేధింపులు ఆపాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించి కారుణ్య నియామకాలు చేపట్టాలని, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూఛార్జీ పెంచాలని,



రాజమహేంద్రవరంలోని ప్రకాశ్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద అంగన్‌వాడీల నిరసన



నిడదవోలు రైల్వే స్టేషన్‌లో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



చాగల్లు తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

2017 నుంచి పెండింగ్‌లో ఉన్న టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక, అంగన్‌వాడీలకు, స్కీమ్ వర్కర్స్‌కు, కార్మికులకు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ ప్రభుత్వానికి నవరత్నాలు తప్ప ఇతరుల సమస్యలు పట్టడం లేదని విమర్శించారు. మూడు నెలలుగా అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని సచివాలయం స్థాయి నుండి కలెక్టర్ల, ప్రిన్సిపల్ సెక్రటరీ వరకు వినతి పత్రాలు ఇచ్చినా, ఆందోళన చేసినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదన్నారు. కనీసం శాసనసభ సమావేశాల్లోనైనా అంగన్‌వాడీ సమస్యలపై చర్చించాలని నిరసన తెలిపేందుకు విజయవాడ బయలుదేరిన అంగన్‌వాడీ కార్యకర్తలను పోలీసులను ఉపయోగించి అక్రమ అరెస్టులు చేయడం దారుణం అన్నారు. ఈ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. **నిడదవోలు** అంగన్‌వాడీ కార్యకర్తలను రైల్వే స్టేషన్‌లో నిడదవోలు పోలీసులు అడ్డుకుని స్టేషన్ వెయిటింగ్ హాల్లో నిర్బంధించారు. దీనికి నిరసనగా కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు జువ్వల రాంబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. టికెట్ తీసుకుని విజయవాడ బయలుదేరిన అంగన్‌వాడీ వర్కర్స్‌ను మహిళలని కూడా చూడకుండా పోలీసులు అడ్డుకోవటం అప్రజాస్వామికమన్నారు. ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న వారిని నేరస్తులుగా చూడటం దారుణమని, వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలను ఆందోళనకారులుగా పోలీసులు 41 నోటీసులు ఇచ్చి బెయిల్‌పై విడుదల చేశారు. నిడదవోలు, కొవ్వూరు, పోలవరం, చాగల్లు, దేవరపల్లిలో 50 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. **చాగల్లు** తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు కె.పోశమ్మ, మండల నాయకులు కె.దుర్గారావు, ఎస్‌కె.ఆదామ్ మాట్లాడారు. సమస్యలు పరిష్కరించుకుండా ఉద్యమాలను పోరాటాలను నిర్బంధంతో ఆపలేరని స్పష్టం చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం, పోలీసు స్టేషన్‌లో వినతిపత్రాలు ఇచ్చారు. విజయ కుమారి, మేరీ రత్నమ్మ, పోసమ్మ లక్ష్మి పాల్గొన్నారు. **గోకవరం** అంగన్‌వాడీ సిబ్బందిని అక్రమంగా అరెస్ట్ చేయడం చాలా బాధాకరమని టిడిపి మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు పాలూరి బోసు బాబు అన్నారు. పోలీసు స్టేషన్‌లో ఉన్న అంగన్‌వాడీలను ఆయన పరామర్శించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌తో అంగన్‌వాడీ సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడించారు. ఈ సమస్యను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి రాబోయే రోజుల్లో వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# 59 లక్షల ఉపాధి పనులే లక్ష్యం

**ప్రజాశక్తి-రాజమహేంద్రవరం**

జిల్లాకు సంబంధించి 59 లక్షల ఉపాధి హామీ పని దినాలు లక్ష్యం కాగా సోమవారం నాటికి 52 లక్షల 50 వేల పని దినాలు పూర్తి చేసినట్లు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం మండల స్థాయి అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో కలెక్టర్ ఛాంబర్ నుంచి టెలికాన్ఫరెన్స్ ద్వారా వీడి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత దిశా నిర్దేశం చేస్తూ, ప్రతి రోజూ 6 వేల ఉపాధి హామీ పని దినాలు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. రెండు రోజులుగా లక్ష్యాన్ని మించి పని తీరు చూపించడం పట్ల ఎంపిడిఒలను అభినందించారు. ఇంకా 6.50 లక్షల పని దినాలు సాధించాల్సి ఉన్న దృష్ట్యా ఆ మేరకు పని తీరుతో మార్చి 28 నాటికి లక్ష్యాలను పూర్తి చెయ్యాలని సూచించారు. రానున్న ఏనిమిది రోజుల పాటు ప్రతి రోజూ సగటున ప్రతి మండలంలో 5 వేల ఉపాధి హామీ పనులను గుర్తించి ఆమేరకు వాటి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.



మత్స్య కేంద్రం వద్ద కలెక్టర్ మాధవీలత

**మత్స్య సంపద యోజన పథకంతో లబ్ధి**

చేపల ఉత్పత్తి రంగాన్ని పురోగమింపజేయడానికి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని మత్స్యకార లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం స్థానిక అన్నపూర్ణమ్మ పేట ఆజాద్ చౌక్ ప్రాంతంలో రూ.50 లక్షలతో నిర్మాణ దశలో ఉన్న ఫిష్ ఆంధ్రా - లాంజ్‌ను మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్‌తో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన PMMSY బ్రాండ్ ఫిష్ ఆంధ్రా కింద దేశీయ చేపల మార్కెటింగును ప్రోత్సహిస్తామన్నారు. చేపలు, రొయ్యల ఎగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, తలసరి చేపల వినియోగాన్ని 4 కిలోల నుంచి 12 కిలోలకు పెంచడానికి పరిశుభ్రమైన వాతావరణంలో చేపలను అందుబాటు ధరలో ఉంచుతారన్నారు. ఫిష్ ఆంధ్రా లాంజ్ రాష్ట్రంలో రెండు ప్రాజెక్టులు మంజూరు కాగా అందులో ఒక యూనిట్ రాజమహేంద్రవరంలో నిర్మాణ దశలో ఉందన్నారు. రాష్ట్రంలో రెండు ప్రాజెక్టులు ప్రారంభం కాగా ఒకటి రాజమహేంద్రవరంలో వి.ఉమా మహేశ్వర తన సొంత స్థలంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ముందుకు వచ్చారని చెప్పారు. మత్స్య శాఖ జెడి కృష్ణారావు మాట్లాడుతూ పిఎంఎంఎస్‌వై సబ్సిడీ కింద ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు 60 శాతం, జనరల్ కేటగిరీ వారికి 40 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు.

# పారిశుధ్య నిర్వహణకు సహకరించాలి

**ప్రజాశక్తి-రాజమహేంద్రవరం**

నగరంలో పారిశుధ్య నిర్వహణకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. స్థానిక అన్నపూర్ణమ్మ పేటలో కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించి, ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, మన ఇల్లు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇందుకు నగరపాలక సంస్థకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వెయ్యకుండా, ఇంటింటికీ వచ్చి చెత్తను సేకరించే సిబ్బందికి అందచేయాలని సూచించారు. మన ఇల్లు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన సామాజిక బాధ్యత మనపై ఉందని మాధవీలత స్పష్టం చేశారు. మునిసిపల్ కమిషనర్ కె దినేష్ కుమార్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థను పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని ఇందుకు ప్రజల సహకారం ముఖ్యం అన్నారు. సమిష్టిగా కలిసి వస్తే నగరంలో పారిశుధ్య నిర్వహణ మరింత సులభం అవుతుందన్నారు. సిబ్బంది కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# కుక్కల సంఖ్య తగ్గించేందుకు ఎబిసి ప్రోగ్రామ్

**ప్రజాశక్తి-రాజమహేంద్రవరం**

కుక్కల సంతతి తగ్గించేందుకు ప్రజల విజ్ఞప్తి మేరకు నగర పాలక సంస్థ చర్యలు చేపట్టినట్టు ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. సోమవారం నగరంలోని 49వ డివిజన్‌లోని ఏనిమల్ బర్త్ కంట్రోల్ (ఎబిసి) కేంద్రం వద్ద చేపట్టిన మెగా డ్రైవ్‌ను కార్యక్రమాన్ని ఎంపీ భరత్, కమిషనర్ దినేష్ కుమార్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ ఇదొక మంచి కార్యక్రమమని, నగర వాసులు స్వాగతించాల్సిన కార్యక్రమమని అన్నారు. ఒక సర్వే ప్రకారం నగరంలో దాదాపు 15 వేల కుక్కలు ఉన్నట్టు తెలుస్తోందని, వీటి సంతతి, సంఖ్యను తగ్గించేందుకు ఆపరేషన్స్ అత్యవసరమన్నారు. యాంటీ రేబీస్ వేక్సినేషన్ నిమిత్తం వీధి కుక్కల డ్రైవ్‌ను పశు సంవర్థక శాఖ, జంతు ప్రేమికులు సంయుక్తంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వారానికి 500 వీధి కుక్కలకు ఈ ఆపరేషన్స్ నిర్వహించి, వారం రోజుల పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా సంబంధిత అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతుందని తెలిపారు. వచ్చే వర్షాకాలం నాటికి యాభై శాతం పూర్తి చేయాలనే ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్టు చెప్పారు. యాచకులకు గౌరవం కల్పించే దిశగా ఎంపీ నిధులతో ఇప్పటికే ఒక కారిడార్‌ను నిర్మించామని, దీంట్లో వీరందరికీ వసతి సౌకర్యాలను ఎన్‌జిఒల ద్వారా అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. పందులు నగరంలో సంచరించకుండా వాటి పెంపకందార్లకు ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించేందుకు నగర పాలక సంస్థ కషి చేస్తోందని ఎంపీ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిసి పి.సత్యవేణి, డాక్టర్ జి.మధుబాబు, డాక్టర్ అరుణ, బర్రే కొండబాబు, అడపా శ్రీహరి, పాలిక శ్రీను, చోడిశెట్టి సత్యవాణి పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎంపీ భరత్‌రామ్

## తాతాలు మృతికి పవన్ కల్యాణ్ సంతాపం

**ప్రజాశక్తి - ఉండ్రాజవరం**

మండలంలోని కె.సావరం గ్రామ సర్పంచ్ నార్ని రామకృష్ణ తండ్రి తాతాలు ఆదివారం అనారోగ్యంతో మరణించగా ఆయన మృతికి జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. కాకినాడలో నిర్వహించిన రైతు సౌభాగ్య దీక్షలో రైతుల సాధక బాధకాలను తాతాలు సోదాహరణంగా వివరించినట్లు తెలిపారు. జనసేన పార్టీ, అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై అత్యంత అభిమానం కనబరిచే వారన్నారు. 2019 ఎన్నికల్లో ఓటమిపాలైన అనంతరం ఆయన తనకు చెప్పిన మాటలు, అండగా నిలిచిన తీరు మర్చిపోలేనివన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పిచ్చుకలను సంరక్షించాలి

**ప్రజాశక్తి-తాళ్లపూడి**

పిచ్చుకల జాతిని సంరక్షిస్తూ ప్రకతి సమతుల్యాన్ని కాపాడవలసిన బాధ్యత నేటి చిన్నారులు విద్యార్థులపై ఉందని రాగోలపల్లి ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు అన్నారు. అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా సోమవారం పాఠశాలలో పిచ్చుకల ఆవశ్యకతను వివరించారు. గతంలో గ్రామాల్లో ఇళ్ల ముంగిట అవి చేసే సందడిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కుమారి పాల్గొన్నారు.

# ప్రతిపక్ష ఎంఎల్‌ఎలపై దాడి దారుణం

**అసెంబ్లీ సమావేశం జరుగుతుండగా టిడిపి ఎంఎల్‌ఎలు బాల వీరాంజనేయ స్వామి, గోరంట్ల బుచ్చియ్యచౌదరిపై దాడి అత్యంత దిగజారుడు చర్య అని టిడిపి నాయకులు ధ్వజమెత్తారు. సోమవారం పలుచోట్ల ఆందోళనలు చేపట్టారు.**

**ప్రజాశక్తి- యంత్రాంగం**

**కడియం** ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ అన్నారు. కడియం కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు వెలుగుబంటి నాని ఆధ్వర్యంలో కళ్ళకు నల్ల గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్గాని సత్యనారాయణ, చెల్లుబోయిన శ్రీనివాస్, వాసంశెట్టి నాగబాబు, ముమ్మిడిదేవి నాగేశ్వరరావు, శీలం రవి, జోగి చక్రవర్తి, తామేళ్ల అయ్యప్ప పాల్గొన్నారు. **నల్లజర్లలో** టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ దాడిని తీవ్రంగా ఖండించారు. **ధవళేశ్వరంలో** టిడిపి రూరల్ అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, పండురి అప్పారావు మాట్లాడారు. మార్ని వాసు, దేవ, తలారి మూర్తి మాట్లాడారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఆళ్ల ఆనందరావు, యర్రమోతు ధర్మరాజు, బొప్పన నాగేశ్వరావు, నిమ్మలపూడి రామకష్ణ, దార అన్నవరం, నీలి కోటేశ్వరరావు, మట్టా శ్రీను, బొప్పన నానాజీ, వల్లేపల్లి ప్రసాద్, బొప్పన శ్రీను, వర్రే రాజేష్ పాల్గొన్నారు. **తాళ్లపూడి** మండలంలోని అన్నదేవరపేటలో టిడిపి నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణేష్, నరేంద్ర, జగన్, రమణ ఉన్నారు. **గోకవరం** దాడిని టిడిపి ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షుడు ఈది అశోక్ తీవ్రంగా ఖండించారు.



కడియంలో కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న టిడిపి నేతలు

# అసెంబ్లీలో టిడిపి తీరు సరి కాదని ధర్నా

**ప్రజాశక్తి-గోకవరం**

శాసనసభ సమావేశాల్లో సభాపతిపై జిఒ పేపర్లు చింపి విసిరేసి తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌ఎలు అరాచకంగా ప్రవర్తించారని గోకవరం దేవీ చౌక్ సెంటర్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి దళితులు పూలమాలలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు గుల్లా ఏడుకొండలు మాట్లాడారు. చంద్రబాబు మొదలుకొని చింతమనేని ప్రభాకర్ సహా ఎస్‌సిలను హేళనగా మాట్లాడారన్నారు. అసెంబ్లీలో దళిత ఎంఎల్‌ఎ సుధాకర్ బాబుపై దాడి చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బుజ్జి రాజు, మచ్చ మోహన్, మందపాటి సతీష్, జక్కుల ఎంకన్న, నేతల నీల, వి.మురళి, మచ్చ బుజ్జి, కె.అప్పారావు, వి.జయరాజు, జి.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కార్టూ'నిజం'






అవార్డు అందుకుంటున్న కడియంకు చెందిన సురేష్

## సురేష్, జొన్నకూటికి నంది పురస్కారాలు

**ప్రజాశక్తి-కడియం, తాళ్లపూడి**

కడియం గ్రామానికి చెందిన సామాజికవేత్త, వైసిపి సోషల్ మీడియా కో-కన్వీనర్ శాకా సురేష్‌కు నంది పురస్కారం లభించింది. ఉగాది పండగ సందర్భంగా రాజమహేంద్రవరం ఆనం రోటరీ హాల్లో ఆదివారం రాత్రి జరిగిన పురస్కారాల ప్రధానోత్సవంలో ప్రముఖ సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తి ద్వారా సురేష్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. దశాబ్ద కాలంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, కరోనా కష్ట కాలంలో అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుకు సురేష్‌ను ఎంపికచేశారు. కవి, రచయిత, తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్ ఉగాది నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఆయనను పాత్రికేయులు ఎ.రాజా, ఎ.రామకష్ణ, సత్యనారాయణ, పి.రాధాకష్ణ, ఎన్.గోపాలకష్ణ జి.కోటేశ్వరరావు, కె.శ్రీనివాస్, జి.బ్రహ్మానందం అభినందించారు.



విద్యార్థికి సాయం అందిస్తున్న మానవత ప్రతినిధులు

## విద్యార్థికి 'మానవత' సాయం

**ప్రజాశక్తి-తాళ్లపూడి**

ఇన్ఫెక్షన్ కారణంగా కన్ను పోగొట్టుకున్న తిరుగుడుమెట్టకు చెందిన విద్యార్థి సైదు సువర్ణ జ్యోతికి మానవత మండల శాఖ సోమవారం రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందజేసింది. ఈ కార్యక్రమంలో మానవతా శాఖ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు, పూర్వపు అధ్యక్షులు అప్పన చంద్రధరగుప్త, రీజినల్ చైర్మన్ వి.చంద్రయ్య, సభ్యులు జంగం లక్ష్మీపతి పాల్గొన్నారు.

## బస్సులు నడపాలని డిఎంకు వినతి

**ప్రజాశక్తి-చాగల్లు**

పలు ప్రాంతాలకు ఆర్‌టిసి బస్సులు నడపాలని రైతు సంఘం నాయకులు సోమవారం స్పందనలో ఆర్‌టిసి డిఎంకు వినతిపత్రం ఇచ్చారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ చాగల్లు నుండి రాజమహేంద్రవరం, చాగల్లు మెయిన్ బజార్ నుంచి ఇందిరమ్మ కాలనీ, జగన్ అన్న కాలనీకి బస్సులు వెయ్యాలని కోరారు. బస్సుల నడిపేందుకు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళతామని ఆర్‌టిసి డిపో మేనేజర్ రామ్ కుమార్, ఎస్‌టిఐ టివిఎస్ రాజు తెలిపారు. ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చిన వెంటనే బస్సులు నడుపుతామని హామీ ఇచ్చినట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు.

# ఎంఎల్‌సి ఎన్నికల విజయంపై హర్షం

**ప్రజాశక్తి -కోరుకొండ, సీతానగరం**

ఇటీవల ఎంఎల్‌సి ఎన్నికల్లో సాధించిన విజయం స్ఫూర్తితో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయానికి అందరూ కషి చేయాలని మాజీ ఎంఎల్‌ఎ పెందుర్తి వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం కోరుకొండలో హరేరామ కల్యాణ మండపంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆన మాట్లాడారు. అనంతరం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్దనుండి బయలుదేరి కాపవరం పశ్చిమ గోనగూడెం మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండు వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూనె వెంకన్న, తెలగంశెట్టి శ్రీనివాస్, మింగి లక్ష్మీనారాయణ, రొంగల శ్రీనివాస్, కటకం చలం, అడపా వీరబాబు, దూది కాంతారావు పాల్గొన్నారు. సీతానగరంలో మాజీ ఎంఎల్‌ఎ పెందుర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్దే సురేష్, వలవల రాజా పాల్గొన్నారు.



కోరుకొండలో ర్యాలీలో పాల్గొన్న పెందుర్తి వెంకటేష్

## మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్ కోర్స్

**ప్రజాశక్తి-గోపాలపురం**

మహిళలకు బ్యూటీషియన్ కోర్స్‌లలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు ఎపిఎస్‌ఎ-ఎస్‌డిసి ఎం.కొండలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోపాలపురం మండల పరిషత్ కార్యాలయంలో ఈ కోర్స్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. మహిళలు, చదువుకునే వారు, ఇంటి వద్ద ఖాళీగా ఉండేవారు ఈ శిక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ కోర్స్‌లు ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభిస్తారని తెలిపారు. ఆసక్తి గల మహిళలు గోపాలపురం మండల కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కోర్సుకు సంబంధించి మరిన్ని వివరాలకు 8499943366 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

# 8 సచివాలయాల్లో ఆధార్ నవీకరణ

**ప్రజాశక్తి-రాజమహేంద్రవరం**

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎనిమిది సచివాలయాల్లో ఆధార్ నవీకరణ ప్రక్రియ చేపట్టినట్టు నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. దశల వారీగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని 96 సచివాలయాల్లో ఈ ఆధార్ కేంద్రాలను నిర్వహిస్తామన్నారు. ప్రతి సచివాలయ సిబ్బంది, వాలంటీర్ కనీసం 10 మంది వివరాలు రోజు ఆధార్ నవీకరణ చెయ్యాల్సి ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు నవీకరణ తప్పనిసరి అన్నారు. ప్రస్తుతం నగరంలో సాంబశివరావుపేట, వంకాయవారి వీధి, జామ్‌పేట, శ్రీరామనగర్, వీరభద్రనగర్, మున్సిపల్ కాలనీ, వెంకట రామయ్య నగర్, సింహాచల్ నగర్ పరిధిలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మార్చి 20, 21, 27, 28 తేదీల్లో ప్రత్యేక ఆధార్ నవీకరణ క్యాంపు నిర్వహిస్తున్న దష్ట్యా ప్రతి ఒక్కరూ కనీసం 10 మంది తక్కువ కాకుండా వారి దగ్గరలోని సచివాలయానికి ప్రజలను తీసుకుని వెళ్లి లక్ష్యాలను సాధించడానికి చొరవ చూపాలని స్పష్టం చేశారు. బయట ఆధార్ కేంద్రాలను ప్రజలు వెళుతున్నారని, ప్రజలకి అవగాహన కల్పించాలని కోరారు.

**నూరు శాతం పన్నుల వసూలు చేయాలి**

రాష్ట్ర ప్రభుత్వం పన్ను వసూళ్ల నూరు శాతం సాధించే అవకాశం కోసం బకాయి పడ్డ పన్నుల భారం లేకుండా ఆయా పన్నుల బకాయిలపై మార్చి 31 లోగా చెల్లిస్తే అపరాధ రుసుం మాఫీ చేయాలని నిర్ణయం తీసుకుందని దినేష్ కుమార్ తెలిపారు. కావున సచివాలయ సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి, వాలంటీర్‌లకు పన్నుల వసూళ్ల పరంగా లక్ష్యాలను నిర్దేశించామని తెలిపారు. ఆమేరకు లక్ష్యాలను సాధించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోవిడ్ తదితర కారణాలు చెప్పి కొందరు గహ యజమానులు, వ్యాపారులు పన్నులను చెల్లించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం గతేడాదిగా సాధారణ పరిస్థితులు నెలకొని అన్ని కార్యకలాపాలూ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. బకాయి ఉన్న పన్నులను వసూలు చేసేందుకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా మార్చి 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. కావున ప్రజల్లో అవగాహన కల్పించి ఆ మేరకు పెండింగ్ ఉన్న అన్ని రకాల పన్నుల వసూళ్లను మీకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సాధించాలని దినేష్ కుమార్ స్పష్టం చేశారు.

## నేరాలు ఘోరాలు


నిందితులతో పోలీసులు

### గంజాయి స్వాధీనం : నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - గోకవరం

22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురిని సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి రవాణాపై పోలీసులకు అందిన సమాచారం మేరకు మండలంలోని కొత్తపల్లి గ్రామం పెద్ద చెరువు చాకలి రేవు వద్ద నలుగురిని గోకవరం ఎస్ఐ శివనాగు బాబు ఆధ్వర్యంలో అదుపుతోనికి తీసుకున్నారు. రాజనగరం మండలం నందరాడ గ్రామానికి చెందిన పడాల కన్నబాబు, రంపచోడవరం మండలం చిన్నబీరంపల్లి గ్రామానికి చెందిన మలగల బాలరాజు, అడ్డతీగల మండలం భీముడుపాకలుకు చెందిన కొనుతూరి కృష్ణ, గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తడాల నాగరవితేజ్ బైకులపై గంజాయి తరలించడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు పట్టుకునాన్రు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ శివనాగబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకవరం తహశీల్దారు ఎ.శ్రీనివాస్, విఆర్ఒ వెంకట్రావు పాల్గొన్నారు.


స్వాధీనం చేసుకున్న మద్యం

### 230 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-ఐ పోలవరం

పాతఇంజరం పంచాయతీ పరిధిలోని యానాం-ఎదుర్లంక వారధి వద్ద ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 230 మద్యం సీసాలను ఎస్ఐ సిహెచ్.రాజేష్ స్వాధీనం చేసుకున్నారు. సోమవారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు యానాం నుంచి ఆటోలో వీటిని తరలిస్తూ పట్టుబడ్డారు. ఆటోను స్వాధీనం చేసుకొని, నిందితును అదుపులోకి తీసుకున్నామని, ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

### బెదిరింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

పాఠశాలకు వెళ్లి బెదిరించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 3న కొవ్వూరి ధర్మారెడ్డితో పాటు అతని అనుచరులు చినకొండేపూడి సూర్యచంద్ర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు వెళ్లారు. విద్యార్థులను, పాఠశాల బస్సుల డ్రైవర్లు, అటెండర్లను బెదిరించారని సూర్య చంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీ ప్రసన్న సీతానగరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు కొవ్వూరి ధర్మారెడ్డితో పాటు అతని అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు.


క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఇఒ

### సూర్యచంద్రలో క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి - సీతానగరం

చినకొండేపూడి సూర్య చంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో క్రీడా పోటీలను సోమవారం ఎంఇఒ స్వామి నాయక్ జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. అనంతరం ఎంఇఒ స్వామి నాయక్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే పోటీల్లో అన్ని తరగతుల వారిరనీ జోన్లు వారీగా విభజించి వాలీబాల్, కోకో, కబడ్డీ, పరుగు పందేలు నిర్వహించినట్టు చెప్పారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసినట్టు చెప్పారు. సూర్య చంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగించాలని చదువుతో పాటు రెండు రోజుల పాటు క్రీడలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఫణీంద్ర, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


పిసినిగంటి వాగుపై కల్వర్టు

### వేగంగా అంతర్ జిల్లా రోడ్డు పనులు

ప్రజాశక్తి-కోటనందూరు

రూ.1.80 లక్షలతో కాకినాడ అనకాపల్లి జిల్లాలో మారుమూల ప్రాంతాలను కలుపుతూ నిర్మిస్తున్న తారు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. తాటిపాక నుంచి ఎస్ఆర్ పేట వరకూ 10.7 కిలోమీటర్ల మేర తారు రోడ్డు వేస్తున్నట్లు ఆర్ అండ్ బి డి ఎ.ప్రకాష్ రావు తెలిపారు. ఎంతో కాలం నుంచి గోతులు రోడ్లతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపిపి లగుడు శ్రీనివాస్, ఇంగుగపల్లి గ్రామ సర్పంచ్ కుంచే అచ్చిరాజు, ఎస్ఆర్ పేట సర్పంచ్ జోగిరాజు, రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా దష్టికి తీసుకుని వెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి దాడిశెట్టి రాజా యుద్ధ ప్రాతిపదిగిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంపై స్థానిక ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ దారిలో ఉన్న పిసినిగంటి వాగుపై రూ.35 లక్షలతో కల్వర్టు నిర్మించారు. దీంతో అనకాపల్లి, కాకినాడ జిల్లాలకు చెందిన సుమారు 20 గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు.

# ప్యారీ సుగర్స్ ఫ్యాక్టరీలో ప్రమాదం

## జెసిబి వాహనం టైర్ పేలి కార్మికుడు మృతి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

కాకినాడ రూరల్ సూర్యారావుపేట ప్యారీ షుగర్స్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో కార్మికుడు మతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాకినాడ రూరల్ మండలం జగన్నాథపురం ముత్తానగర్‌కు చెందిన పినపోతు శివకుమార్(29) సూర్యారావుపేట ప్యారీ షుగర్స్ ప్యాక్టరీలోని కాంట్రాక్టర్ వద్ద ఆరేళ్లుగా జెసిబి లోడ్ లిఫ్టర్ ట్రాలీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. సోమవారం శివకుమార్ ఎప్పటిలానే విధులకు హాజరయ్యాడు. లిఫ్టర్ ట్రాలీ టైర్‌కు గాలి పెడుతుండగా టైర్ పేలి శివకుమార్ ముఖానికి తగలడంతో అక్కడికక్కడే మతి చెందాడు. ఆయనకు భార్య, 10 నెలల బాబు ఉన్నారు. భార్య రోదిస్తున్న తీరు అందర్నీ కంట తడిపెట్టించింది. సమాచారం అందుకున్న కాకినాడ డిఎస్‌పి పడాల మురళీకృష్ణారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

**నష్టపరిహారం ఇవ్వాలి : సిఐటియు**

ప్యారీ షుగర్స్ పరిశ్రమలో జెసిబి టైరు పేలి మతి చెందిన పినపోతు శివ కుమార్ కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ఇవ్వాలని సిఐటియు జిల్లా కోశాధికారి ఎంవి.రమణ, కాకినాడ నగర ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ, ఎఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాల సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్మికులతో కలిసి వారు ఫ్యాక్టరీ గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ పరిశ్రమలో గత ఐదు నెలల కాలంలో మూడుసార్లు ప్రమాదాలు జరిగి ఐదుగురు కార్మికులు చనిపోయారన్నారు. అయినా ప్రభుత్వం యంత్రాంగం పరిశ్రమ యాజమాన్యం సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలపై పరిశీలన చేసిన తర్వాత మాత్రమే ఫ్యాక్టరీని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి కారణమైన ఫ్యాక్టరీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చెప్పడతామని హెచ్చరించారు.


ప్రమాదంలో పేలిన టైరు


శివకుమార్ మృతదేహం ...


శివకుమార్ (ఫైల్ ఫోటో)

### దివిలిలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

దివిలి- చంద్రమాంపల్లి జడ్‌పి హై స్కూల్లో నిర్వహిస్తున్న ఎస్ఎం జిలాని మెమోరియల్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరుగుతున్నాయి. గొత్తిం వెంకట శ్రీనివాసరావు(కోటి) మాట్లాడుతూ సోమవారం జరిగిన పోటీలో దివిలి, తిరుపతి, సామర్లకోట, వాక తిప్ప కబడ్డీ టీములు లీగ్ దశకు చేరుకున్నాయన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ కబడ్డీ న్యాయ నిర్ణేతలు భోగిళ్ళ మురళి, దేవి కుమారి, పట్టాభి, వాసు,శ్రీనివాసులను సన్మానించారు. అనంతరం జిలాని కుమారులు రోషన్, అబ్బాస్ లు కబడ్డీ న్యాయ నిర్నేతలకు టీ షర్ట్ లు, దివిలి కబడ్డీ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దవులూరి సుబ్బారావు,రాజా సూరిబాబు రాజు, నరాల శెట్టి బాబ్జీరావు, తుమ్మల బాబు, తుమ్మల నాని, కురుమళ్ళ వెంకటనారాయణ, కమ్మిల సుబ్బారావు పాల్గొన్నారు.

### గడప గడపకూ..

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్:

సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఏపీ స్టేట్ హౌసింగు కార్పోరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏపీ స్థాయిలో , ఏప వర్గాలకు, చెందుతున్నాయో, ఏమాత్రం చెందుతున్న అన్న అంశంపై దొరబాబు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎఎంసి చైర్మన్, మాజీ ఎంపిపి మేడిశెట్టి వీరభద్రం, వైఎస్సార్ సేవాదళ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి బుజ్జి, గ్రామ సర్పంచి మేడిశెట్టి సుగుణమ్మ, ఎంపిటీసీలు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### చెత్త నుంచి సంపద కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి- కరప

కరప గ్రామంలో సోమవారం డిపిఓ ఆర్ విక్టర్ చెత్త నుండి సంపద కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. కరపలో ఏర్పాటుచేసిన షెడ్లను, తాగునీరు, వీధులు పరిశుభ్రతపై పరిశీలించి , సంతప్తిని వ్యక్తం చేశారు. డిపిఓ చెత్తతో సంపద కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో వ్యర్థం ఉన్న వ్యర్థాలను తడి చెత్త పొడి చెత్తగా విభజించి ఆర్గానిక్ ఎరువులు తయారు చేసే విధంగా పంచాయతీలు తయారుకావాలని విక్టర్ సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాసరావు సర్పంచ్ సాదే ఆశాజ్యోతి కుమార్, కార్యదర్శి సునీల్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### ఐసిడిఎస్ దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు అర్హులైన సంబంధిత సిడిపిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ పిడి కె.ప్రవీణ తెలిపారు. సోమవారం ఎందుకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు.ఈ నెలాఖరు లోగా అర్హులైన అభ్యర్థులు జిల్లావ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులకు అర్హతను బట్టి దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

### 'పోషకాహారం - ఆరోగ్యవంతమైన భారతదేశం'

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఏప్రిల్ 3 వ తేదీ వరకు చిరుధాన్యాల ప్రాముఖ్యత - ప్రయోజనం పై నిర్వహించే ప్రచార బ్యానర్ ను సోమవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ జి ఉష ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోషకా హారం- ఆరోగ్యవంతమైన భారతదేశం అనే నినాదంతో అన్ని శాఖల సమన్వ యంతో ప్రజలలో చిరుధాన్యాల ప్రాముఖ్యత ప్రయోజనాలపై విస్తతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

**రాగి జావ లో పోషకాలు**

ప్రజాశక్తి సామర్లకోట

చిరు ధాన్యాలు, ముడి బియ్యం వంటి వాటిని ఆహారంగా చేర్చు కోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగించే అవకాశం ఉందని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు శ్రీ లక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ లో హెచ్ఎం తోటకూర సాయి రామకష్ణ అధ్యక్షతన ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సి.డి.పి.ఓ. జి.ఉష మాట్లాడుతూ, రేపటి నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న రాగి జావలో పోషక పదార్థాలు వాటి ప్రాధాన్యత వివరించారు. ఆరోగ్య కరమైన సమాజానికి ఫాస్ట్ పుడ్,జంక్ ఫుడ్ వంటి వాటికి దూరంగా ఉండాలి అన్నారు.రానున్న పరీక్ష కాలంలో తేలిక పాటి ఆహారం తీసుకొని ఒత్తిడి లేకుండా ఉండాలన్నారు. హెచ్ఎం సాయి రామకష్ణ మాట్లా డుతూ జగనన్న గోరు ముద్దను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం ఆఫీసర్ ఎస్. విష్ణు వివరించారు. కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది చంద్ర కళ, నిర్మల, ఉపాధ్యాయులు కె.అరుణ, జి.గోవిందు, వి.రాజు,కే. శ్రీనివాస్, సి హెచ్.లక్ష్మి దుర్గ పాల్గొన్నారు.

### నాడు-నేడు పనులను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కాజులూరు

పాఠశాల అభివద్ధి పనులను వేగవంతం చేయాలని నాడు నేడు పథకం డివిజనల్ ఇంజనీర్ డి వెంకట రాజు కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశంలో నాడు నేడు ఫేస్ 2 పాఠశాలల హెచ్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో నాడు నేడు పనులు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నాడు నేడు పాఠశాలలకు సంబంధించి పాఠశాల ఖాతాల్లో నగదు జమ చేసిందని, దీనిని దష్టిలో ఉంచుకుని పాఠశాలల్లో జరిగే అభివద్ధి పనులను వెంటనే ప్రారంభించి రికార్డులను అందించాలన్నారు. మంగళవారం నుండి పాఠశాలల్లో విద్యార్థులకు రాగి జావ అందిస్తోందని, దీనిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ ఇందిరాదేవి, విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఏపీఎం అనిల్ కుమార్, జేఈ రామ్మోహన్ హెచ్ఎంలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### ఫార్మా విద్యార్థులు యానాం సెల్ డామ్ సందర్శన

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు యానాం లో గల సెల్ డామ్ ఫార్మా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రవిశంకర్ తెలిపారు. ఈ ఫార్మా కంపెనీ సందర్శన ద్వారా వివిధ రకాల ఫర్మేలేషన్ పై అవగాహన పొందడానికి దోహదపడుతుందని అలాగే గ్రాన్యులేషన్,కోటింగ్,క్వాలిటీ కంట్రోల్, తదితర అంశాలపై ప్రత్యక్ష పరిశీలనద్వారా మెరుగైన అవగాహన పొందవచ్చు అని డా. రవి శంకర్ తెలిపారు. విద్యార్థుల వెంట ఉపాధ్యాయ సిబ్బంది డా. కె. రామకష్ణ,టి. ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. సుమారు 150మంది విద్యార్థులు ఈ సందర్శనకు వెళ్లారు.

### 8న కాకినాడ ఐడియల్ స్వర్ణోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

వచ్చే ఏప్రిల్ 8 తేదీన కాకినాడ ఐడియల్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా గోల్డెన్ జూబీ ఉత్సవాలకు ఇందుకు సంబంధించి పూర్వ విద్యార్థులందరూ కళాశాలలో సమావేశమయ్యారు. ఒకరోజు స్పోర్ట్స్ మీట్, మరొక రోజు వేడుకలు నిర్వహించేందుకు నిర్ణయించారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు పూర్వ విద్యార్థులందరి సలహాలు, సూచనలను ఏప్రిల్ 8వ తేదీలోగా వచ్చే ప్రతీ ఆదివారము పూర్వ విద్యార్థులందరూ సమావేశం అవ్వాలని వారంతా తీర్మానించారు.

## యానాం వార్తలు


ఆర్ఎఐ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కోఆపరేటివ్ స్టోర్స్ సిబ్బంది

### జీతాల బకాయిలు చెల్లించాలని ధర్నా

- కో-ఆపరేటివ్ స్టోర్స్ సిబ్బంది నిరసన

ప్రజాశక్తి - యానాం

తమ 30 నెలల బకాయిలు జీతాలు చెల్లించాలని కోరుతూ స్థానిక ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయం వద్ద కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న సిబ్బంది సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ యూనియన్ ప్రెసిడెంట్ పువ్వల శ్రీనివాస్ మాట్లాడుతూ తమకు 30 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, తామంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కో-ఆపరేటివ్ స్టోర్స్ లాభాల్లో ఉన్న తమ జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. అనంతరం ఆర్ఏఓ మునిస్వామిని కలిసి చర్చించగా ఆయన 15 రోజులు గడువు అడిగారని ఈ లోపు తమ జీతాలు చెల్లిస్తానని హామీ ఇవ్వడంతో దీంతో నిరసన విరమించామన్నారు. ఈ 15 రోజులు లోపు తమ జీతాలు చెల్లించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని సిబ్బంది హెచ్చరించారు. అనంతరం కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ అధ్యక్షుడు పొన్నాడ విగ్నేష్‌ను పిలిపించి సిబ్బంది జీతాలపై చర్చిం చారు. కార్యక్రమంలో దూళ్ళ రామకృష్ణ, జాఫర్, రమణ, రెడ్డి సుబ్రమణ్యం, కూనంరెడ్డి సూరిబాబు, దేవా తదితరులు పాల్గొన్నారు.

### పిడబ్ల్యుడి ఓచర్ పెయిడ్ ఉద్యోగుల ధర్నా

యానాం నియోజకవర్గానికి సంబంధించి తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలంటూ ప్రజా పనుల శాఖలో పనిచేస్తున్న ఓచర్ పెయిడ్ ఉద్యోగులు పిడబ్ల్యుడి ఆఫీస్ వద్ద సోమవారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా పిడబ్ల్యుడి శాఖలో పుదుచ్చేరివ్యాప్తంగా 1311 మంది ఓచర్ పెయిడ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి న్యాయం జరగలేదని,తమకు తక్షణమే శాశ్వత పనిని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కర్రీ నాగబాబు, అచ్యుత రామరాజు, ఎడ్ల బాలకష్ణ, ఇసుకపట్ల ప్రవీణ్, చీకట్ల శ్రీనివాస్, మన్నే మురళి, ఓచర్ పెయిడ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### తక్షణమే రేషన్ కార్డులను పునఃపరిశీలించాలి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్**

యానాంలో దారిద్ర్యరేఖకు దిగువననున్న (బిపిఎల్) వారు అధికంగా ఉన్నప్పటికీ వారికి ఎటువంటి ప్రయోజనాలు లేని పసుపురంగు రేషన్ కార్డులు ఇవ్వడం వల్ల అర్హులైన వారు అన్యాయానికి గురవుతున్నారని తక్షణం రేషన్‌కార్డులను పున్నపరిశీలించాలని పుదుచ్చేరి అసెంబ్లీలో సోమవారం ఎంఎల్ఎల గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు.1744 కార్డులకు సంబంధించి ఎరుపురంగు కార్డులుగా మార్పు చేయాలని తాను ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. ఆ విధంగా 2500 రేషన్ కార్డుల్లో పేర్లను, 800 ఎరుపురంగు కార్డులను సైతం తొలగించారన్నారు. దీనిపై రేషన్‌కార్డులను మళ్లీ తనిఖీ చేస్తామని సిఎం రంగసామి, మంత్రి సాయిశర్వణన్ హామీ ఇచ్చారు.

### ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

యానాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టు ( ఔట్సోర్సింగ్) స్టాప్ గ్యాప్ అరేంజ్మెంట్ విధానం ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపల్ పి వేలాయుధం ప్రకటనలో పేర్కొన్నారు. మాస్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యా అర్హత కలిగిన అభ్యర్థులు నెలాఖరులోగా లని, అర్హులు తమబయోడేటాను ఆఫీసులో సమర్పించాలని కోరారు.

### పేరు మార్పుకు దరఖాస్తుల ఆహ్వానం

యానాంలో వేట నిషేధానికి సంబంధించి మత్స్యకారుల పేరు,బ్యాంక్ అకౌంట్ మార్పుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మత్స్య శాఖాధికారి డి.గొంతియ్య సోమవారం తెలిపారు. ఈ మేరకు 2023 24 సంవత్సరానికి సంబంధించి, కొత్తగా రేషన్ కార్డు పొందినవారు పేరు, బ్యాంక్ అకౌంట్ మార్పు కోసం ఈనె 24వ తేదీలోపు తగు ఆధారాలతో మత్స్యశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.


కోరంగిని సందర్శిస్తున్న ఢిల్లీ యూనివర్శిటీ విద్యార్థులు

### ఢిల్లీ యూనివర్శిటీ విద్యార్థుల బృందం పర్యటన

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐ.ఐ.ఎఫ్.టి.) ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు సోమవారం తాళ్లరేవు మండలం కోరంగి పంచాయతీ బొడ్డు చిన వెంకటాయపాలెంలోని గోదావరి మహాసమాఖ్య ను సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధిపై తాళ్ళరేవు రచ్చవారిపేటలోని మహిళా సంఘాల ప్రతినిధులతో బృంద సభ్యులు సమావేశం అయ్యారు. మహిళా స్వావలంబన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా సంఘాలు అవలంబిస్తున్న విధానాలను గురించి తెలుసుకున్నారు. అనంతరం బొడ్డు చిన వెంకటాయపాలెం హైస్కూల్‌ను సందర్శించి హైస్కూల్ హెచ్.ఎం. సాయిప్రసాద్‌తో నాడు నేడు ద్వారా ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేసిన మౌలిక అంశాలు, పాఠశాల అభివృద్ధిపై తెలుసుకున్నారు. బృందం వెంట ఏపీవో సన్యాసిరావు, కామేష్, కె.కుసుమ కుమారి, సిహెచ్ దేవి, విద్యార్థి బందం నాయకులు లక్నోకు చెందిన కిన్‌షుక్ అగర్వాల్ పాల్గొన్నారు.

### బ్యాంకులు, ఎటిఎం వద్ద భద్రత పటిష్టం చేయాలి

ప్రజాశక్తి - పెదపూడి

బ్యాంకులు, ఏటీఎంల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లను, నిఘా ఏర్పాటు చేయాలని పెదపూడి ఎస్ఐ వాసు వివిధ బ్యాంకుల మేనేజర్లకు సూచించారు. మండలంలోని గొల్లల మామిడాడ, పెదపూడి, అచ్యుతా పురత్రయం గ్రామాల్లో బ్యాంక్ మేనేజర్లు, సెక్యూరిటీ విభాగాల వారితో ఎస్ఐ వాసు సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంకులు, ఏటీఎంలలో అమర్చిన సీసీటీవీలు, అలారం మానిటరింగ్ సిస్టమ్ వర్కింగ్ కండిషన్‌లో ఉండాలని బ్యాంకు అధికారులను కోరారు. ప్రస్తుతం చోరీల ప్రమాదం ఉన్నందున సెక్యూరిటీ గార్డ్, నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు.

### రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు జెఎన్ఎం విద్యార్థిని

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ 9వ తరగతి విద్యార్థిని మహమ్మద్ టబస్సుమ్ ఫరజానా రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం. కే శ్రీదేవి తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన ఈ సైన్స్ ఫెయిర్‌లో 220 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా వీటిలో 20 పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేందుకు ఎంపికయ్యారన్నారు.వీరిలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని కూడా ఉండటం తమకు ఎంతో ఆనందం కలిగించిందన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని ఫరజానాను హెచ్ఎం శ్రీదేవి,గైడ్ టీచర్ జీవీ వి సత్యనారాయణ,ఎన్ నూకరాజు,టి త్రిమూర్తులు,డి మూర్తి తదితరులు అభినందించారు.


ఫరజానాను అభినందిస్తున్న గైడ్ టీచర్

### అంతర్జాతీయ చదరంగం పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి - పెద్దాపురం

ఖతార్‌లోని టొయోటా,లెక్సస్ పంపిణీదారైన అబ్దుల్లా అబ్దుల్లాని బ్రదర్స్ ఖతార్ చెస్ అసోసియేషన్ సహకారంతో ఈనెల 12 నుండి 18వ తేదీ వరకు 7 రోజులపాటు ఖతార్ క్యూసిఏ శిక్షణా కేంద్రంలో నిర్వహించిన ఏ ఏ బి ఓపెన్ ఫైడ్- రేటెడ్ చెస్ టోర్నమెంట్‌లో పెద్దాపురం పట్టణానికి చెందిన ముప్పన సాయి సంతోష్ ప్రథమ స్థానంలో నిలిచాడు.22 దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ టోర్నమెంట్ లో పెద్దాపురం యువకుడు ప్రథమ స్థానం సాధించడం పట్ల పలువురు అతనిని అభినందించారు.



బహుమతి అందుకుంటున్న సాయి సంతోష్

### మరింత సమర్థవంతంగా కమాండ్ కంట్రోల్ సెంటర్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌సెంటర్ మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోనున్నట్లు కాకినాడ స్మార్ట్‌సిటీ సిఈవో, మేనేజింగ్ డైరెక్టర్, కార్పొరేషన్ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. సోమవారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణపై స్మార్ట్‌సిటీ కార్యాలయంలో అధికారులు, వివిధ ఏజెన్సీలతో సమావేశమై చర్చించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేందుకు తీసుకోవలసిన చర్యలపై వివిధ ఏజెన్సీలు, ప్రతినిధుల అభిప్రాయాలను తీసుకున్నారు. ఐసిసిసిని స్వయం సమృద్ధితో నిర్వహించేందుకు తీసుకోవల సిన చర్యలపై సూచనలు స్వీకరించి వాటిని వచ్చే స్మార్ట్ సిటీ బోర్డు సమావేశం అజెండాలోకి తీసుకురావాలని నిర్ణయించారు. స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ఛైర్మన్, కలెక్టర్ కృతికాశుక్లా దష్టికి తీసుకువెళ్లి తుది నిర్ణయం తీసుకుంటా మన్నారు. సమావేశంలో స్మార్ట్‌సిటీ ఎస్ఈ వెంకట్రావు, ఆయా ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### కార్మికులకు యూనిఫారం పంపిణీ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ వైస్, చైర్మన్ ఉబా జాన్ మోజెష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పారిశుధ్య కార్మికులకు రెండు జతల యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ నయీమ్ మహమ్మద్, కార్మిక సంఘం నాయకుడు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు దవులూరి సుబ్బారావు పాల్గొన్నారు.

### ఆసుపత్రికి సూదులు మాస్కుల అందజేత

ప్రజాశక్తి ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో నీడిల్స్ కొడతా అధికంగా ఉండటంతో స్థానిక హెల్పింగ్ యూత్ సభ్యులు నీడిల్స్, 500 మాస్కును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఎం రామ్ లాల్, ఎస్కె ఆలీషా, ట్రస్ట్ సభ్యులు గ్రంధి స్వామి, మద్దుల స్వరూప్ ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

**In The Court Of The Additional Junior Civil Judge :: Pithapuram**
**F.D.P.No. 2/2021**
**in O.S.No. 42/2018**

*Between:*
Adapa Venkata Ramana
...*Petitioner /Plaintiff*
AND
Garapati Kondala Rao and Others
...*Respondents /Defendants*
*TO: 2nd Respondent:*
Garapati Chinna Kondala Rao, S/o. Tata Rao, Aged 32 Years, Business, D.No. 1-96, Gokiwada, Pithapuram Mandalam.

పై నెంబరు పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 11-04-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

**డి.సుబ్రహ్మణ్యం**
**వి.వి.వి.ఎస్.ఎల్.కిరణ్**
**ఎం.ధనుంజయరావు**
అడ్వకేట్స్, కాకినాడ.
సెల్: 98497 15132

### గ్రామపంచాయితీ కార్యాలయము - కడలి

**టెండరు ప్రకటన**

తేది. 20-03-2023

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు మండలం, కడలి గ్రామ పంచాయితీనకు ఈ దిగువ నుదహరించిన సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు దాఖలునకు 28-03-2023 సం॥రం తేదీ మంగళవారం మధ్యాహ్నం గం॥3:00ల వరకు మాత్రమే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. తదుపరి ఏవిధమైన టెండర్లు స్వీకరించబడవు. అదేరోజు మధ్యాహ్నం గం॥3:30లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయగోరువారు ఈ దిగువ చూనిన విధముగా ధరావత్తు చెల్లించి క్రమమైన రశీదు పొంది టెండరునకు జతపర్చవలెను. ధరావత్తు కట్టని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములకై కార్యాలయము పనిచేయు వేళలో సంప్రదించవలెను.

| వ.నెం. | వివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | ప్రజారోగ్య సామాగ్రి | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 1000/- |
| 2. | కార్యాలయ స్టేషనరీ | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 1000/- |
| 3. | పుస్తకములు & ఫారములు | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 1000/- |
| 4. | ఆర్.డబ్ల్యూ.యస్.పైపులైను రిపేర్స్ | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 1000/- |

గమనిక: పంచాయితీ సాధారణ నిధుల నిల్వలను బట్టి ప్రాధాన్యత క్రమములో చెల్లింపులు జరుపబడును.

సం/- **శ్రీ చోప్పల గుణనాధ్**
సర్పంచ్, కడలి గ్రామ పంచాయితీ

సం/- **శ్రీ గెడ్డం కిరణ్ ప్రకాష్**
పంచాయితీ కార్యదర్శి, కడలి గ్రామ పంచాయితీ

### గ్రామపంచాయితీ కార్యాలయము - తాటిపాక

**టెండరు ప్రకటన**

తేది. 20-03-2023

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు మండలం, తాటిపాక గ్రామ పంచాయితీనకు ఈ దిగువ నుదహరించిన సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు దాఖలునకు 25-03-2023 సం॥రం ఉదయం గం॥10:00ల నుండి మధ్యాహ్నం గం॥3:00ల వరకు మాత్రమే సీల్డు టెండర్లు తీసుకొనబడును. తదుపరి ఏవిధమైన టెండర్లు స్వీకరించబడవు. అదేరోజు మధ్యాహ్నం గం॥3:00లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయగోరువారు ఈ దిగువ చూనిన విధముగా ధరావత్తు చెల్లించి క్రమమైన రశీదు పొంది టెండరునకు జతపర్చవలెను. ధరావత్తు కట్టని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములకై కార్యాలయము పనిచేయు వేళలో సంప్రదించవలెను.

| వ.నెం. | వివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | ప్రజారోగ్య సామాగ్రి | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 1000/- |
| 2. | కార్యాలయ స్టేషనరీ | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 1000/- |
| 3. | పుస్తకములు & ఫారములు | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 1000/- |
| 4. | ఆర్.డబ్ల్యూ.యస్.పైపులైను రిపేర్స్ | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 1000/- |

గమనిక: పంచాయితీ సాధారణ నిధుల నిల్వలను బట్టి ప్రాధాన్యత క్రమములో చెల్లింపులు జరుపబడును.

సం/- **కె.రత్నమాల**
సర్పంచ్, తాటిపాక గ్రామ పంచాయితీ

సం/- **ఎం.సింధు**
పంచాయితీ కార్యదర్శి, తాటిపాక గ్రామ పంచాయితీ

### గ్రామపంచాయితీ కార్యాలయము - గూడపల్లి

**టెండరు ప్రకటన**

తేది. 20-03-2023

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం, గూడపల్లి గ్రామ పంచాయితీనకు ఈ దిగువ నుదహరించిన సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు దాఖలునకు 28-03-2023 సం॥రం తేదీ మంగళవార మధ్యాహ్నం గం॥3:00ల వరకు మాత్రమే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. తదుపరి ఏవిధమైన టెండర్లు స్వీకరించబడవు. అదేరోజు మధ్యాహ్నం గం॥3:30లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయగోరువారు ఈ దిగువ చూనిన విధముగా ధరావత్తు చెల్లించి క్రమమైన రశీదు పొంది టెండరునకు జతపర్చవలెను. ధరావత్తు కట్టని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములకై కార్యాలయము పనిచేయు వేళలో సంప్రదించవలెను.

| వ.నెం. | వివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పబ్లిక్ హెల్త్ సామాగ్రి | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 200/- |
| 2. | స్టేషనరీ | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 200/- |
| 3. | బుక్స్ & ఫారమ్స్ | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 200/- |
| 4. | వీధిలైట్లు రిపేరియర్ | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 200/- |
| 5. | ఆర్.డబ్ల్యూ.యస్.పైపులేను విడిభాగములు | ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు | 200/- |

గమనిక: పంచాయితీ సాధారణ నిధుల నిల్వలను బట్టి ప్రాధాన్యత క్రమములో చెల్లింపులు జరుపబడును.

సం/- **శ్రీ సుందర బ్రహ్మయ్య (తాతాజీ)**
సర్పంచ్, గూడపల్లి గ్రామ పంచాయితీ

సం/- **శ్రీ బి.వి.రమణ**
పంచాయితీ కార్యదర్శి, గూడపల్లి గ్రామ పంచాయితీ